# కల్యాణమ్మగారు

**—'లత'**

కల్యాణమ్మగారిని చూస్తే నాకెందుకో కడుపు ...నట్లుంటుంది. ఆవిడ వయసులో ఎంత అందంగా వుండేదోకాని వయసు ఉడిగిన అనంతరం కూడా ఎంతో అందంగా వుంది. కళ్ళు జిగేల్‌మంటాయి ఆవిడనుచూస్తే. కారణం ఆవిడ ఒంటినిండా వున్న రవ్వలనగలు కావచ్చు. ఆవిడ ఆరోజుల్లోనే బి.ఏ పాసవటమేకాకుండా తెలుగు సాహిత్యపు ప్రథమ రచయిత్రుల్లో ఒకత్తెగా పరిగణింపబడ్డది. ఆవిడ వ్యాసాలు 'గృహలక్ష్మి', 'భారతి'లాటి పత్రికల్లో పడ్డవి. కటింగ్స్ నాకిచ్చి చదవమన్నది. ఆవిడ చాలా ఆధునికురాలు. సతీ సహగమనం గురించి ఆవిడ రాసిన వ్యాసంలో 'సతి అంటే దాక్షాయిణి తండ్రిమీద కోపంతో అవమానం భరించలేకే అగ్నిలో దూకిందిగాని మొగుడు పిడుగల్లే వున్నాడు' అన్నది ఒకవాక్యం. ఆవిడ రామమోహన్‌రాయ్‌కి నివాళులు అర్పించడమేకాకుండా దక్షిణహిందూదేశంలో అందునా ఆంధ్రదేశంలో యిలాటి పిచ్చి ఆచారాలు లేనందుకు సంతోషించింది.

"అత్తయ్యగారూ! మరి యీ తిరపతమ్మ, వుయ్యూరు వీరమ్మ, ముదునూరు బూచమ్మ... యిలాంటి పేరంటాళ్ళందరూ ఎవరండీ?" అంది ఒకకోడలు.

"మనకు వీరుళ్ళు వున్నట్టే పేరంటాళ్ళు వున్నారు. ఏదో ఒక పట్టుదలకి ప్రాణం అర్పించినవాళ్ళేతప్ప సహగమనం చేసినవాళ్ళు కారు. కావాలంటే సి.ఆర్.రెడ్డి గారు రాసిన 'ముసలమ్మ మరణం' చదువు. అయినా యీ దిక్కుమాలిన ఆచారం మనకు కూడా వుండాలా?" అన్నది ఆవిడ.


ఆవిడ వ్యాసాల్లో ఆరోజుల్లోనే వితంతు వివాహాలూ విడాకులు వంటి సాంఘిక సమస్యల్ని చర్చిస్తూ, ఇవి స్త్రీకి అనుకూలంగా వుండాలని రాసింది. స్త్రీకి ఆస్తిహక్కు వుండాలని రాసిన మొదటి రచయిత్రి ఆవిడే అయివుంటుంది బహుశా. ఆవిడ పుట్టింటి నుంచి చాలా ఆస్తి తెచ్చుకుంది. అత్తింట్లో ఆస్తికి తక్కువలేదు. ఆపైన భర్త కరుణాకరరావుగారు కలక్టరుచేసి రిటైర్ అయినవాడు. చివరి బాచ్ ఐ.సి.ఎస్. ఆఫీసర్లలో ఆయన ఒకడు. ఆయన మహాభోగ జీవి. సంపాదించి భార్యచేతిలో పొయ్యటమేగాని ఖర్చు గురించి ఎన్నడూ పట్టించుకోలేదు. ఉదయాన్నే రెండుతడవలు కాఫీ. ఖరీదైన సిగరెట్లు, ఇంగ్లీషు పేపరూ రెడీగా వుండాలి నిద్రలేచేసరికి. ఆయన స్నానం అదో భోగం. పదిగంటలయ్యేసరికి వెండికంచంలో భోజనం, ఆపైన తన ఎ.సి.రూములో నిద్ర. ఇంగ్లీషు పుస్తకాల పఠనం ఆయన నిత్యకృత్యాలు.

> 'దేవుడు వున్నాడా? లేదా?' అన్నది చాలా కాలంగా నలుగుతున్న ప్రశ్న. 'ఈ వాదన అనవసరం. ఆపదలో ఆదుకుంటే దేవుడు. ఆపద తెస్తే దయ్యం' అన్నది మరో వాదం. మనిషి కష్టాల్లో వున్నప్పుడు ఎవరైతే సహాయపడతారో, వాళ్లల్లో దేవుడు వున్నాడని ఎందుకు అనుకోకూడదు?

వాళ్ళ ఇల్లు విజయవాడలో చక్కని సౌధాల్లో ఒకటి. భర్త అవసరాలు చాలా జాగ్రత్తగా గమనించిన తరువాత ఆవిడ కొంత సోషల్‌వర్కూ కొంత సంసారపు లెక్కాడొక్కంతా చూసుకుంటుంది. అయితే మనవరాళ్ళూ మనవలూ యీమధ్యవేసే వెర్రివేషాలకి కాస్త బాధగావుంది ఆవిడకు పైకి చెప్పకపోయినా. తన పిల్లలిద్దరూ తనమాట ఎన్నడూ కాదనలేదు. సంప్రదాయాన్ని అతిక్రమించకుండా ఆధునిక మనస్తత్వంతో వాళ్ళు పెరిగారు. ఇప్పుడే వాళ్ళ పిల్లలు జీన్సూ, బాబ్డు హెయిరూ, బొట్టు లేకపోవడంలాటి అలంకారాలతో బాల వితంతువుల్లాగా కనిపించినా వాళ్ళ మనస్తత్వం రెండువందల ఏళ్ళనాటిది. వాళ్ళకి సతీ సహగమనం ఒక థ్రిల్. వండ్రపుల్ ఎడ్వెంచర్. లక్షలమంది చూస్తూ వుండగా మొగుడిశరీరం ఒళ్ళో పెట్టుకుని తగలడిపోవటం—మన కట్నం తేలేదనే కిరసనాయిల్ చావులకంటే గొప్పగావుంది అనే మనవరాళ్ళని చూసి కల్యాణమ్మగారికి వాళ్ళని ఏమనాలో, ఏం చెయ్యాలో తోచలేదు. ఇదేకాదు వాళ్ళకు యిలాటివన్నీ వండ్రపుల్ ఎడ్వెంచర్సే.

ఆవిడ కోడలు రష్యన్‌పిల్ల. ఆ పెళ్లికి చాలా హాయిగా ఒప్పేసుకున్నారు దంపతులిద్దరూ. ఆంధ్రా యూనివర్సిటీలో రీసెర్చికివచ్చి తన కోడలయింది తెరిస్‌నోవా. తెరిస్‌నోవాని తరుణిగామార్చి పిలుస్తూవుంటారు. రష్యాలో పుట్టి దేవుడు లేడనే సమాజంలో పెరిగిన తరుణి కూడా తన కూతుళ్ళ విపరీతలక్షణాలకి దడుసుకుంటుంది పాపం. అత్తగారితో వాదం ఎన్నడూ పెట్టుకోదు. కమ్యూనిస్ట్‌పార్టీని సమర్థించదు. పెళ్ళయిన కొత్తలో ఏదో మాటవరసకి కమ్యూన్ల పేరెత్తితే అత్తగారు మండిపడి 'యిక్కడ కమ్యూన్లంటే ఫ్రీ లవ్ సొసైటీలని అర్థం. వాటి పేరెత్తకు'అని అక్కడనుంచి చివాల్న లేచి వెళ్లి పోయింది కల్యాణమ్మగారు. అప్పటినుంచి తరుణి అత్తగారితో వాదం పెట్టుకోదు. మనవరాళ్ళు మాత్రం వాళ్ళ నాయనమ్మ ఆస్తికత్వాన్ని 'ట్రాష్' అని ఎద్దేవా చేస్తూ వుంటారు. ఆవిడ కారుకి యాత్రా స్పెషల్ అని పేరెట్టా





రు. ఆవిడ శ్రీశైలం, తిరపతి, సింహాచలం, భద్రాద్రి అలావెళ్ళి వస్తూవుంటుంది. భర్త ఆవిడతో ఎన్నడూ రాడు. కారణం మరేంలేదు. దేవాలయాల్లో సిగరెట్లు తాగకూడదు. రాత్రితాగే పెగ్గు వదిలెయ్యాలి... యిలాటి చిన్నకారణాలు. డ్రైవరు బాషా ఇరవైయేళ్ళ క్రిందట ఆ యింట్లో డ్రైవరుగాచేరి కన్నకొడుకులా కలిసిపోయాడు.

కల్యాణమ్మగారు కార్లో ఒంటరిగానే వెళుతుంది. బాషా అంటే ఆవిడకు పుత్ర సమానుడు. ఒంటినిండా నగల్తో ప్రయాణం చెయ్యడానికి ఆవిడ ఎన్నడూ భయపడలేదు. ఆవిడ ఒకవిధంగా తపస్సులాటిది చేస్తుందని కరుణాకరరావుగారి అభిప్రాయం. ఆ ముసలాయన సంధ్యావందనం చెయ్యకపోయినా జంధ్యం తియ్యడు. అది ఒక స్టేటస్ సింబల్ ఆయనకి. భార్యాభర్తలిద్దరూ చాలా దేశాల్లో ఇండియన్ ఫిలాసఫీ అన్నా ఇండియాలో వున్న హిమాలయాలన్నా గంగ అన్నా రకరకాల దేవుళ్ళన్నా ఒకలాటి గ్లామరు వున్నదని గ్రహించారు. గ్రహించిన అనంతరం ఉపనయనంనుంచి వున్న జంధ్యం తీసెయ్యలేదుగాని ఆస్తికుడు అయ్యాడో లేదా ఆవిడకు కూడా తెలియదు. ఆయన దేవుడి గురించి ఎప్పుడూ మాట్లాడడు. ఆయనకు ఇష్టమైన సబ్జెక్టు ఇంగ్లీషు లిటరేచరు, పాతసినిమాలు. వా... ఆయనకు డాక్టరేటు తీసుకోవాలనే కోరిక వుండేది... ఆయనకు ఆ అవకాశం లేకపోయింది. అలాటి పజిల్... మనస్తత్వంగల భర్త యీసారి తను తిరపతి వెళుతుంటే తనుకూడా వస్తానన్నాడు. వెళ్ళటం రావటం శ్రమ తట్టుకోలేడని ఆవిడే వద్దన్నది. ఆయనకి కావలసిన ఏర్పాట్లు అన్నీ కోడలికి పదే పదే చెప్పి కారెక్కింది కల్యాణమ్మగారు.

* * *

తిరపతిలో దర్శనం చాలా హాయిగా అయి ప్రసాదం కొనుక్కుని వెంటనే బయల్దేరింది ఆవిడ. అలా బయల్దేరటంతో రాత్రి ప్రయాణం వచ్చింది. "బాషా! నువ్వు అన్నంతిను. నాకు శనివారం" అని తిరపతిలోనే డ్రైవరుని భోజనానికి వెళ్ళమని చెప్పి వెనకసీట్లో ఆవిడ అదోమాదిరిగా కూర్చుండిపోయింది. ఎందుకో తెలియదుగాని ఆవిడ గుండె ఝల్లుమన్నది. బాషా మొహం అదోక మాదిరిగా వున్నదని అనిపించినా ఇరవైయేళ్ళ నుంచి కొడుకులా వున్నవాడు, తన నగలకు ఆశ పడ్తాడని అనుకోలేకపోయింది ఆవిడ. కానీ బాషా మనసులో ఆ వుద్దేశం వున్నది. తనకిప్పటికి నలభైయేళ్ళు వచ్చాయి. ఇరవైయేళ్ళ నుంచి తను ఆ యింట్లో పనిచేస్తున్నాడు. ఒక్కసారి ముసలమ్మగారి నగలు కొట్టేస్తే ఎక్కడో లక్షాధికారయి హాయిగా బతకొచ్చు అన్న వూహ అతడి బుర్రలో నాలుగేళ్ళగా ప్రవేశించింది. కాని ఎప్పటికప్పుడే అతడికి భయం. ఆవిడ మొహంచూస్తే ఆ యింట్లో పనిచేసిన తనతల్లి జ్ఞాపకం వస్తుంది. యీసారి అతడు గట్టిగా నిర్ణయించుకున్నాడు. ఆవిడ నగలు మర్యాదగాయిస్తే సరే లేకపోతే ఆవిడను అంతంచేసి దొంగలు కొట్టి చంపారని చెపితే యింట్లో అందరూ తనమాట నమ్ముతారు. తరువాత అమ్మగారు లేనియింట్లో నేను వుండలేనని వెళ్ళిపోవచ్చు అన్నది అతడి ప్లాను. అది యీ ప్రయాణంలో తప్పకుండా చెయ్యాలని నిర్ణయించుకున్నాడు. దానికి తగ్గట్టే రాత్రి ప్రయాణం వచ్చింది. తిరపతి కాళహస్తి మధ్య ఆ పని పూర్తిచెయ్యాలని అతని వుద్దేశం.

'శివా! వెంకటేశ్వరా! రక్షించండి' అనుకున్నది అప్రయత్నంగా కల్యాణమ్మగారు.

ఆవిడకు ఏ దుర్వార్త విన్నా 'శివ శివ' అనిగానీ 'హరి... హరి' అని గానీ అనటం అలవాటు. అలాగే అప్పుడే యిద్దర్నీ తలుచుకుంటూ కార్లో నీరసంగా కూర్చుండిపోయింది.

'వయసు అయిపోయింది'—అనుకున్నది ఆవిడ. అప్రయత్నంగా భర్త జ్ఞాపకం వచ్చాడు. మన్మథుడిలాటి ఆయన రూపం. వయసు మళ్లినా వెండితీగల నొక్కుల జుట్టూ, పచ్చని శరీరమూ, ఆధునికమైన అలవాట్లూ, కుల, మత, జాతి కతీతమైన భావాలూవున్న కరుణాకర రావుగారు యవ్వనంలో డబ్బుతో, హోదాతో వచ్చిన అందంతో వెలిగిపోతూ వుండేవాడు. ఒకవేళ తను చచ్చిపోతే ఆయన తనతోపాటు చచ్చిపోతాడు. ఒక విధంగా సహగమనం చేస్తాడు. అది కూడా మనవరాళ్ళు గొప్ప ఎడ్వెంచరు అని థ్రిల్ ఫీలవుతారేమో అని నవ్వుకుంది ఆవిడ.

'ఏమిటి యివాళ అన్నీ పాడుఆలోచనలు వస్తున్నాయి' అని హరినామస్మరణలో పడ్డది.

కారు బయల్దేరి తిరపతి నుంచి రేణిగుంటరోడ్డు

ఎంటరవుతున్నచోట ఒక చెంచుదొర, ఒక నల్లటి యువకుడూ కారుకు అడ్డంగా నిలబడి ఆవమన్నారు. సామాన్యంగా అయితే వరిచయం లేనివాళ్ళకు లిఫ్టు యివ్వదు ఆవిడ. ఎందుకో ఆ రోజు డ్రైవరు ఆవకుండా పోతున్నా "ఆవు ఫరవాలేదు" అన్నది.

'యీ నల్లటి యువకుణ్ణీ, యీ చెంచుదొరనీ ఎక్కడో చూసినట్లున్నది' అనుకుంటూ.

"ఏవూరు వెళతారు నాయనా?" అని అడిగింది.

"విజయవాడమ్మా. రేవు కోర్టు వని వుంది" అన్నాడు ఆ నల్లటి యువకుడు.

"యీ చెంచుదొర ఎక్కడికి?"

"నేనూ విజయవాడే తల్లీ" అన్నాడు.

"అమ్మగారూ! వీళ్ళని ఎక్కించుకోటం మంచిదికాదు. అనలే రాత్రి. వీళ్ళెవరో మనకు తెలియదు" అన్నాడు బాషా తనష్టాను పాడవుతున్నందుకు బాధవడుతూ.

"తెలియకపోవటం ఏమిటోయ్. నాకు వీరు తెలును. వీరి అబ్బాయి నా స్నేహితుడు. నేను ఎన్నోసార్లు వీరియింట్లో భోజనం చేశాను. నా పేరు వెంకటేశ్వర్లు. నేను వడ్డీవ్యాపారం చేస్తూవుంటాను—" అని జబర్దస్తీగా ముందుసీట్లో డ్రైవరువక్కన కూర్చుని చెంచుదొరని వక్కకు రమ్మన్నాడు. కారు బయలుదేరింది.

"నాయనా! మీ యిద్దరికీ ఎట్లావరిచయం?" అని అడిగింది.

"ఎప్పుడూ తిరుగుతూనే వుంటాం గదండీ. శ్రీశైలంలో వరిచయమయ్యాడు. మంచి నాటువైద్యం చేస్తాడు."

"పేరు?"

"మల్లన్నదొర."

"పెళ్లయిందా?", అని అడిగింది బుట్టలోని లడ్డూలు తీసి ప్రసాదం పెడుతూ.

ఆ ప్రసాదాన్ని చెంచుదొర తిన్నంత ఆప్యాయంగా వెంకటేశ్వర్లు తినలేదు.

"అయిందమ్మా" అన్నాడు వెంకటేశ్వర్లు.

"అత్తవారి వూరు ఏది?"

"వాళ్ళవూరేదో తెలియదుకాని యీ బాషాకి చుట్టం. కొన్ని కారణాలవల్ల సాయిబుల పిల్లని చేసుకున్నాను. చాలా ఏడిపించుకుతింటోంది. అందుకని దానిబుద్ధి మార్చమని దేవుణ్ణి బతిమాలుకోటానికి వచ్చాను" అన్నాడు వెంకటేశ్వర్లు.


ఆ మాటలకు చెంచు దొర నవ్వాడు. అప్పటినుంచి కార్లో అదీ ఇదీ మాట్లాడుకుంటూ 'సతి' వరకు వచ్చారు.

"యీ సతి ఆచారం నాకు అసహ్యంగా వుంది. ఏమంటావు అబ్బాయి వెంకటేశ్వర్లూ?"

"వరమమూర్ఖత్వం అమ్మా. నేను మీతో ఏకీభవిస్తున్నాను. ప్రకృతి యిచ్చిన ప్రాణాన్ని ప్రకృతికే అర్పించాలి గాని అగ్నికి అర్పించటం అసహ్యం. మిగతా నాలుగు భూతాలు సతిచేసిన వారినీ, చేయించినవారినీ శపిస్తాయి అమ్మా."

"ప్రకృతి అంటున్నావు. నువ్వు దేవుణ్ణి నమ్మవా?"

"ఆ విషయంలో నేను కరుణాకరరావుగారిని అనుసరిస్తానమ్మా. ఉన్నాడో లేడో వాదన అనవసరం. ఆవదలో




ఆదుకుంటే దేవుడు. ఆవద తెస్తే దయ్యం మా ఆవిడలాగా" అన్నాడు బాషావంక ఉరిమిచూస్తూ వెంకటేశ్వర్లు.

"అదేమిటయ్యా ప్రేమించి పెళ్ళిచేసుకుని దయ్యమంటావు. మా బాషాని కొడుకులాగా పెంచి పెళ్లిచేసాను. యింకో మతంవాడని అనిపించనే లేదు. ఇన్ని నగల్తో వాడిని నమ్మి కార్లో పొరుగూళ్ళు వస్తూవుంటాను" అంది ఆవిడ.

"అదే పొరపాటమ్మా. డబ్బు పాపిష్ఠిది. బాషాకయినా సరే నాకయినాసరే. ఎప్పుడే దుర్బుద్ధి పుడుతుందో... ఏమంటావు మల్లన్నదొరా!" అన్నాడు వెంకటేశ్వర్లు.

"నాకు డబ్బూలేదు. వడ్డీవ్యాపారమూలేదు. ఏదన్నా తెలిస్తే నీకే తెలియాలి" అన్నాడు మల్లన్న.

కల్యాణమ్మగారు నవ్వి "చెంచిత మంచిదేనా? మీలో సతీ సహగమనం వుందా?"

"వల్లకాదు... మారు మనువులు వున్నాయి. నా చిన్న పెళ్లాం... ఎవణ్ణో తీసుకు లేచిపోయింది."

"మరయితే యీ రాజస్థాన్‌లో జరిగిన సహగమనం గురించి మీ చెంచువాళ్ళు ఏమనుకుంటున్నారు?"

"మా వాళ్ళకు చదువురాదు. రాకపోయినా ఆడదాన్ని నిప్పుల్లోవేసి కాల్చటం లేదా నిప్పుల్లో కాలిపోవటం మహాపాపం. ఆడదాన్ని కోడిని కాల్చినట్లు కాల్చటం న్యాయం అంటావా అమ్మా. పుట్టటానికీ చావటానికీ మధ్య యివ్వసారాలాటి బతుకు మత్తు అనుభవించాలి గానీ చావటం తప్పుదొరసానీ. నేనొప్పుకోను. ఏం వెంకటేశ్వర్లుదొరా మనిద్దరం ఒప్పుకోము. అంతేగా."

"అంతకాక యింకేంత? ఒకవేళ నేను లేననుకో. మా బీబీ మారుమనువు చేసుకుంటుంది" అన్నాడు వెంకటేశ్వర్లు. అప్పటికి కృష్ణాబారేజీ దాటింది కారు. తెల్లవారుతోంది.

"యిక్కడాపు... యిక్కడాపు. మేం దిగిపోతాం" అని వాళ్ళు అన్నారు.

"యింతకూ నీ భార్య పేరేమిటో చెప్పలేదు?"

"బీబీనాంచారి" అని "పదవయ్యా మల్లన్నా!" అంటూ వెంకటేశ్వర్లు రెండుఅడుగులు వేశాడు.

అతడి పెళ్ళాం పిల్లలికి ప్రసాదం యిద్దామని 'వెంకటేశ్వర్లూ' అని కేకపెట్టింది. ఎవరూ వలకలేదు. ఆ దారిన ఎవరూ కనవడలేదు. బాషా మాత్రం ఒణికిపోతున్నాడు.

"ఏమిట్రా ఒణుకుతున్నావు?"

"ఆళ్ళిద్దరూ దేవుళ్ళమ్మా. దిగంగానే మాయమైపోయారు. మిమ్మల్ని రక్షించటానికి వచ్చారు..."

"ఎవర్నించిరా? నాకేం భయం. అయినా దేవుళ్ళేమిటిరా నీతలకాయ..." అంది కల్యాణమ్మగారు.

బాషా మాట్లాడలేదు. మనసులోనే చెంపలేసుకున్నాడు.

యీ కథంతా డైనింగ్‌టేబుల్ దగ్గిర అందరికీ చెపితే మనవరాళ్ళు 'ట్రాష్'అని లేచిపోయారు. కోడలు మాత్రం నిజంగా నమ్మింది. కరుణాకరరావుగారు మనసులోనే వెంకటేశ్వర్లుకీ మల్లన్నకీ నమస్కరించాడు.

కల్యాణమ్మగారు యీ కథ నాకు చెప్పి "లతా! వాళ్ళు దేవుళ్ళేనంటావా?" అన్నది.

"సరస్వతి, శేషుడూ, సప్తఋషులూ, బ్రహ్మ సయితి సయితి అని వరబ్రహ్మస్వరూపాన్ని నిర్ణయించలేకపోయారు. నేనెంత? అయినా నాకు దేవుడున్నాడు. శివుడూ వున్నాడు. వెంకన్నా వున్నాడు. బీబీనాంచారి భర్త వెంకటేశ్వర్లే అయివుంటాడండీ" అన్నాను.

కల్యాణమ్మగారు నిట్టూర్చి "నాకు యింకా మాయ విడలేదు. అంత అందమైన యిద్దర్నీ దైవాలని గ్రహించలేకపోయాను. కీట్సు అన్నట్టు సౌందర్యమే దైవంకదా" అన్నది.

నేను కల్యాణమ్మగారికి హృదయపూర్వకంగా నమస్కరించాను. □